క్లుప్తంగా

పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలి


ప్రభపై మాట్లాడుతున్న కృష్ణచైతన్య

బల్లికురవ: శ్రీరామలింగేశ్వరస్వామి ఆశీస్సులతో గ్రామంలోని రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. శనివారం మండలంలోని కొణిదెన గ్రామంలోని రామలింగేశ్వర స్వామి 14వ వార్షిక తిరునాళ్ల సందర్భంగా వైఎస్సార్ సీపీ అభిమానులు ఏర్పాటు చేసిన ప్రభపై అర్ధరాత్రి చైతన్య పాల్గొని తిరుణాళ్లకు వచ్చిన వారిని ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బాచిన చెంచు గటరయ్య, వైఎస్సార్ సీపీ నాయకుడు తన్నీరు విష్ణు, గుంజి ఆంజనేయులు, కుంచపు రాఘవరావు, మాజీ జడ్పీటీసీ తన్నీరు ఏడుకొండలు, చింతల శ్రీనివాసరావు, దేవినేని కృష్ణబాబు, పాల్గొన్నారు.

ముస్లింలు ఐక్యంగా ఉండాలి


ఖత్నా కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం నాయకులు

అద్దంకి రూరల్: ముస్లింలు ఐక్యంగా ఉండాలని చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ ఎస్కే ఫజులుల్లా అన్నారు. ఆదివారం అద్దంకి పట్టణ ముస్లింల ఆధ్వర్యంలో స్థానిక షాదీఖానాలో ఉచిత ఖత్నా (ఒడుగు) కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫజులుల్లా మాట్లాడుతూ ముస్లింల పిల్లలకు ఖత్నా కార్యక్రమాలను నిర్వహించటం ఆచారమన్నారు. ఖత్నా చేయించుకున్న 40 మంది పిల్లలకు పౌష్టికాహారం అందజేయటానికి సహకారం అందించగా ఎస్సై సమందర్ వలి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ బాషా, హుస్సేన్ బాషా, అమానుల్లా, హలాల్‌బాజీ, షేక్ అబ్దుల్లా, మదీనా, సయ్యద్ మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నిక


నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

చీరాల అర్బన్: ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 1104 చీరాల డివిజన్ 7వ జనరల్ కౌన్సిల్ సమావేశం ఆదివారం స్థానిక పాపరాజుతోటలోని ఎస్టే రంగనాయకులు కళ్యాణ మండపంలో జరిగింది. కార్యక్రమానికి రీజనల్ అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన ఎన్నికలో డివిజన్ అధ్యక్షుడిగా సిహెచ్ దేవదానం, కార్యదర్శిగా పులివర్తి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జీవీ ప్రతాపరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జీవీ బ్రహ్మం, సభ్యులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీపీడీసీఎల్ కార్యదర్శి ఎస్.శర్మ, డిస్కం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.వెంకటేశ్వరరెడ్డి, ట్రెజరర్ ఎస్.నాగమల్లేశ్వరరావు, ఒంగోలు రీజనల్ ఆఫీస్ బేరర్స్ సిహెచ్. దేవదానం, సిహెచ్ కళాధరరావు, ఎన్.శ్రీనివాసులు, స్టేట్ ఆఫీస్ బేరర్ ఎల్.కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు పంపిణీ


విద్యార్థినికి షీల్డ్ అందజేస్తున్న అతిథులు

మేదరమెట్ల: పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు రావి కుంటుంబ సేవా సమితి ఆధ్వర్యంలో కొరిశపాడు మండలంలోని పమిడిపాడు గ్రామంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో నగదు బహుమతులను అందచేశారు. రావి జగదీశ్వరి, రావి తేజశ్రీ, రావి మోక్షజ్ఞ, రావి సౌజన్య బహుమతులను అందుకున్నవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపాల కృష్ణ మాట్లాడుతూ అత్యధిక మార్కులు సాధించిన జగదీశ్వరి పూర్తి చదువు బాధ్యతను సేవా సమితి తీసుకుంటుందని, అలాగే మిగిలిన విద్యార్థులకు ఒకొక్కరికి రూ.20 వేల చొప్పున స్కాలర్ షిప్ ఇస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌వీఆర్ గ్రూప్ చైర్మన్ ఆర్‌వీఆర్ చౌదరి, శ్రీనివాసులు, హనుమంతరావు, సత్యన్నారాయణ, అంకమ్మ చౌదరి, బాబు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జయ హనుమాన జ్ఞాన గుణసాగర


సోపిరాలలో పంచముఖ ఆంజనేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు


రావూరిపేటలో అభయాంజనేయస్వామి విగ్రహానికి పూజలు చేస్తున్న ఆమంచి


శింగరకొండలో ఆశీర్వచనం అందుకుంటున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య


బల్లికురవ: అలంకరణలో ఆంజనేయస్వామి

- భక్తిశ్రద్ధలతో హనుమజ్జయంతి
- జై హనుమాన్..నామస్మరణతో హోరెత్తిన ఆలయాలు
- ప్రత్యేక పూజలు చేసిన చైతన్య, ఆమంచి

మేదరమెట్ల/బల్లికురవ/జే.పంగులూరు/అద్దంకి: సీతారాముల భక్తుడిగా, రక్షకుడిగా, బలవంతుడిగా, వ్యాకరణం తెలిసిన వాడిగా హనుమంతుడిని వానర దేవుడిగా కీర్తిస్తారు. చైత్రమాసంలో వచ్చే పౌర్ణమిని హనుమజ్జయంతిగా జరుపుకుంటాం. ఈరోజు ఎక్కువమంది ఉపవాసం ఉండి ఆంజనేయుడి ఆలయాలను సందర్శించి ఆశీస్సులు అందుకుంటారు. ఆదివారం హనుమజ్జయంతి సందర్భంగా ఆంజనేయుడి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అద్దంకి మండంలోని శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి సన్నిధిలో హనుమజ్జయంతి కార్యక్రమంలో రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనను సాదరంగా ఆహ్వానించిన అర్చకులు పూజల అనంతరం స్వామివారి శేషవస్త్రాన్ని బహూకరించి, పూలమాలతో సత్కరించారు.


వలపర్లలో పూజలందుకుంటున్న అంజన్న

జే.పంగులూరు మండల పరిధిలోని పంగులూరు, జనకవరం, చిన్నమల్లవరం గ్రామాల్లో హనుమాన్ జయంతి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పంగులూరులో వేణుగోపాలస్వామి వారి దేవాలయంలో భక్తులు హనుమాన్ చాలీసా పఠించారు.

హనుమజ్జయంతి వేడుకలు బల్లికురవ మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. నక్కబొక్కలపాడు, గుంటుపల్లి, కొత్తపాలెం, కొనిదెన, కొండాయపాలెం, చెన్నుపల్లి, కొమ్మినేనివారిపాలెం, వైదన, కూకట్లపల్లి, వెలమవారిపాలెం, కొత్తూరు ముక్తేశ్వరం గ్రామాల్లో ఉదయం 5 గంటల నుంచే ఆంజనేయ స్వామికి తమలపాకులార్చన, సింధూర పూజలు, ప్రత్యేక అలంకరణ చేశారు.

జై హనుమాన్.. జై జై హనుమాన్..

మార్టూరు/కారంచేడు/యద్దనపూడి/చినగంజాం: జై హనుమాన్ నామస్మరణతో ఆంజనేయుడి ఆలయాలు కిటకిటలాడాయి. పర్చూరులోని ఆంజనేయస్వామి మందిరం వద్ద ఆంజనేయస్వామి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హనుమజ్జయంతి నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణ మోహన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆంజనేయ స్వామి కమిటీ సభ్యులు కటారి సురేంద్ర, మాజీ ఎంపీపీ కోట హరిబాబు, గడిపాటి శ్రీనివాసరావు, తులసి అప్పారావు, రామాంజనేయులు, మల్ల శ్రీను, గాదె సురేష్, కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, తులసి నాగమణి, రాజు, ఎలీషా, లంక శివ, ఒగ్గిశెట్టి ప్రసాద్, రాపూరి ప్రసాద్, అడపా సుధాకర్, శివ, నగేష్, రావు, నాయకులు పాల్గొన్నారు.


పంగులూరులో హనుమాన్ చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగిస్తున్న భక్తులు

భారీగా అన్నదానాలు..

వేటపాలెం: గ్రామాల్లో హనుమజ్జయంతి పురస్కరించుకొని ఆంజనేయస్వామి దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేటపాలెం ఓన్‌వే రోడ్డులో గల శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామివారి దేవస్థానం ప్రాంగణలోగల వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతరావూరి రోడ్డు, దేశాయిపేట, రామన్నపేట పంచాయతీ బైపాస్ రోడ్డు పక్కన గల అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

చినగంజాం మండలంలోని చినగంజాం పంచముఖ ఆంజనేయస్వామి, కడవకుదురు ప్రసన్నాంజనేయ స్వామి, పెదగంజాం అభయాంజనేయ స్వామి విగ్రహాల వద్ద వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సోపిరాల పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద తుమ్మలపెంట రాజేశ్వరి ఆధ్వర్యంలో పర్వతరెడ్డి హరిబాబు, సులోచన దంపతులు పూజలు నిర్వహించారు.

చీరాల అర్బన్: హనుమత్ జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు నిర్వహించారు. స్థానిక బోస్‌నగర్‌లోని వీరాంజనేయస్వామి దేవాలయంలో స్వామివారికి తెల్లవారుజాము నుంచే పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాలను దేవదాయ శాఖ మేనేజర్ జీవీఎల్ కుమార్, ఆలయ ధర్మకర్తలు పర్యవేక్షించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలానే పేరాలలోని భావనారుషి దేవాలయం ఆవరణలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో హనుమత్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

ఘనంగా వీరాంజనేయస్వామి తిరునాళ్ల..

మార్టూరు: మండలంలోని రాజుగారిపాలెం, బొబ్బేపల్లి గ్రామం సరిహద్దులో గల వీరాంజనేయ స్వామి ఆలయ 36వ వార్షికోత్సవ తిరునాళ్ల ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజుగారిపాలెం క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో ఉదయం నుంచి భక్తులకు అన్నదానం, చలివేంద్రం నిర్వహించారు. సువర్చలా సహిత వీరాంజనేయ స్వామి కళ్యాణాన్ని వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. రెండు ఎలక్ట్రిక్ ప్రభలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు, పెద్ద ఎత్తున ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకొని పూజలు నిర్వహించారు.


పేరాలలో ప్రత్యేక పూజలందుకుంటున్న వీరాంజనేయస్వామి


మార్టూరు: విద్యుత్ అలంకరణలో ఆంజనేయుడి ఆలయం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


లబ్ధిదారురాలికి కరపత్రం ఇస్తున్న కృష్ణచైతన్య

- శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య

మేదరమెట్ల: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తుందని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. కొరిశపాడు మండలంలోని దైవాలరావూరు సచివాలయం పరిధిలోగల బొల్లవరప్పాడు గ్రామంలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లిన చైతన్య ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ అవి అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపడం లేదని కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, ఎంపీడీవో సురేష్ బాబు, స్థానిక నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

చీరాల రూరల్: చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు 700 మందికి చల్లని మజ్జిగ అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణలు మాట్లాడారు. వాకర్స్ అసోసియేషన్ సేవాకార్యక్రమాల్లో భాగంగా ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ అందజేసినట్లు చెప్పారు. మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన టాయిలెట్స్ క్లీనింగ్ పనులు చేసేందుకు నెలకు రూ. 1500 ఖర్చుతో క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతిరోజు శుభ్రం చేయిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు మొక్కజొన్న దగ్ధం

జే.పంగులూరు: ప్రమాదవశాత్తు మొక్కజొన్న చేను దగ్ధమైన ఘటన మండల పరిధిలోని అలవలపాడు గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. అందిన సమాచారం ప్రకారం గ్రామానికి చెందిన గరికపాటి ప్రభు తన మూడెకరాల మొక్కజొన్న చేలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది. స్థానికులు స్పందించి మంటలు ఆర్పి నష్టాన్ని తగ్గించారు. ఈ ప్రమాదంలో మూడు లక్షల నష్టం వాటిలినట్లు రైతు తెలిపాడు.

ఆర్వో ప్లాంట్ ప్రారంభం

వేటపాలెం: దేశాయిపేట పంచాయతీ నీలకంఠపురం లోగల అనాథ వృద్ధ శరణాలయలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ఆశ్రమ కన్వీనర్ సత్రం మల్లేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో ఆశ్రమంలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. ప్లాంట్ ఏర్పాటుకు ఆర్థికంగా సహకరించిన దాతలు శివశంకరరావు, వెంకట సుబ్బారావు, అంజిరెడ్డి, మారుతీకుమార్, రామకష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి


నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఆమంచి

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ కృష్ణమోహన్

కారంచేడు: గ్రామ గ్రామాన తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించటమే ధ్యేయమని పర్చూరు వైఎస్సార్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండలంలోని కారంచేడు గ్రామంలో పర్యటనలో భాగంగా అరవ కాలనీలో డ్రైనేజీలు, రోడ్లు పరిశీలించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అంబేడ్కర్ కాలనీలో బడుగు రాఘవులు అనారోగ్యం గురించి తెలుసుకొని వారిని పరామర్శించారు.

సచివాలయ భవనం ప్రారంభం..

నూతన సచివాలయం భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. కారంచేడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం-3 భవనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరత్నం, ఎంపీడీవో విజయలక్ష్మి, పీఆర్‌డీఈ శాంప్రసాద్, ఏఈ రామచంద్రరావు, ఏఈ వంశీకృష్ణ, ఏఓ శివనాదప్రసాద్, ఎంఈవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి కే అంజయ్య, ఏపీఎం మధు, ఏపీఓ ప్రదీప్, ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, పర్చూరు ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరాం, మండల పార్టీ ప్రెసిడెంట్ యార్లగడ్డ పాపారావు, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ పులి గంగరాజు, మండల కన్వీనర్ దండా చౌదరి, వార్డు సభ్యులు కే నాగేశ్వరరావు, దగ్గుపాటి సుధాకర్, పావులూరి శ్రీను, ఆంజనేయులు, భూ లక్ష్మి,అహ్మద్ బాషా, దగ్గుబాటి రామకృష్ణ, యార్లగడ్డ శ్రీకాంత్, ఆదిపూడి సుబ్బారెడ్డి, కే సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ గర్నెపూడి ప్రసాద్, సందీప్, మన్యం చిరంజీవి, కే రవికిరణ్, సచివాలయ కన్వీనర్ తోకల కృష్ణమోహన్, గోరంట్ల రాజేష్, అడపా సుధాకర్ నాయకులు పాల్గొన్నారు.


కారంచేడులో డ్రైనేజీలను పరిశీలిస్తున్న ఆమంచి

కళాశాల అభివృద్ధికి సహకారాలు


గురువును సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

అద్దంకి: కట్టా రామకోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ అండ్‌పీజీ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం స్థానిక ఆడిటోరియల్‌లో నిర్వహించారు. ఈ సమావేశం దామా హనుమంతరావు అధ్యక్షత నిర్వహించారు. దీనిలో భాగంగా హాజరైన పూర్వ విద్యార్థులు తాము చదుకున్న రోజులను గుర్తుకు తెచ్చుకున్నారు. 1984 నుంచి గత సంవత్సరం వరకు చదివిన విద్యార్థులు హాజరయ్యారు. తొలుత కళాశాల ఫౌండర్ కట్టా రామకోటేశ్వరరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ వీ మోహనరావు, పూర్వ విద్యార్థి న్యాయవాది కే అంజిరెడ్డి, దామా హనుమంతరావు, నీలం శివాజీ, పారిశ్రామిక వేత్త షేక్ హాజీ మౌలాలి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేశ్‌బాబు, సందిరెడ్డి కొండలరావు, న్యాయవాది షేక్ మహ్మద్‌రఫీ, అధ్యాపకులు జీ రాజేశ్వరి, రత్నకుమార్, వెంకట్రావు, ఆంజనేయులు, నర్రా శ్రీలక్ష్మి, దేవపాలన, జ్యోతి చంద్ర మౌళి, కే ప్రభుదాస్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

మేదరమెట్ల: రోడ్డును ఆక్రమించుకున్న అక్రమార్కులు అక్రమ నిర్మాణాలను అధికారులు తొలగించారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల సెంటర్‌లో ఆర్‌అండ్‌బీ రోడ్డు ఇరువైపులా సుమారు 30 అడుగుల వరకు ఆక్రమించుకున్న అక్రమ నిర్మాణాలను శని ఆదివారాల్లో పంచాయతీ, ఆర్‌అండ్‌బీ, అధికారులు పోలీసుల పర్యవేక్షణలో తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొనిగల ఎలీశమ్మ విలేకరులతో మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహకరిచడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. మేదరమెట్లలో రోడ్డు విస్తరణ పనులను, రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పరిశీలించారు.


ఆక్రమణలను తొలగిస్తున్న పోలీసులు

మాతృమూర్తులకు సన్మానం


మాతృమూర్తులను సన్మానిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

అద్దంకి రూరల్: మదర్స్ డే సందర్భంగా స్థానిక షాదీఖానాలో రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ రోటేరియన్ సయ్యద్ మౌలాలి, ఫాతిమా దంపతుల సౌజన్యంతో వివిధ సామాజిక వర్గాలకు చెందిన 16 మంది మాతృమూర్తులకు శాలువాలు కప్పి సత్కరించి నూతన వస్త్రాలను అందజేశారు. ఈసందర్భంగా రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షురాలు నర్రా శ్రీలక్ష్మి మాట్లాడుతూ అమ్మప్రేమ నిస్వార్థమైనదన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శి చిన్ని మురళి కృష్ణ, కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు, సభ్యులు జాగర్లముడి శివకుమారి, పాలపర్తి జ్యోతిష్మతి, షేక్ మహమ్మద్ రఫీ, వలి డాక్టర్, గాడేపల్లి దివాకరదత్తు, చుండూరి మురళీ సుధాకరరావు, అద్దంకి లెవీ ప్రసాద్, యుపీ శ్రీనివాసరావు, పువ్వాడ రామకోటేశ్వరరావు, చప్పిడి వీరయ్య, షేక్ అంజాద్ బాషా, ఊటుకూరి రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.